JAGRAN

జోష్

పరీక్ష సిద్ధపాటు సులభతరం

No.1 Indian Education Website

www.jagranjosh.com

కరెంట్ అఫైర్స్

Free Edition

ఫిబ్రవరి 2015 ఈబుక్



ఇండియా- శ్రీలంక సంబంధాలు



14వ ఆర్థిక సంఘం



ప్రపంచ పత్రికాస్వేచ్ఛ నివేదిక 2015

- GSE యొక్క హీట్ ఆన్ పవర్ నివేదిక
- 2015 ఆస్కార్ పురస్కారాలు
- ఢిల్లీ విధానసభ ఎన్నికలు
- పీవీనిర్మాత దగ్గుబాటి రామానాయుడు మృతి

ఈ ఈబుక్ తో పాటు ఉచితంగా

2015 -16 కేంద్ర రైల్వే బడ్జెట్, 2015 -16 కేంద్ర బడ్జెట్ హైలైట్స్, 2014 -15 ఎకనామిక్ సర్వే

ముందుమాట

కరెంట్ అఫైర్స్ ఫిబ్రవరి 2015 ఈ-బుక్, ఫిబ్రవరి నెలలో జరిగిన కరెంట్ అఫైర్స్(వర్తమాన అంశాలు)ను ఉచితంగా అందిస్తుంది. ఐఎఎస్, పిసిఎస్, ఎస్.ఎస్.సి, బ్యాంకింగ్, ఎంబిఎ లాంటి ఏ పోటీ పరీక్షలలోనైనా కరెంట్ అఫైర్స్ ఒక కీలకమైన భాగం. కరెంట్ అఫైర్స్ విభాగానికి సరిగా సిద్ధపడక పోవడమే చాలామంది అభ్యర్థుల వైఫల్యానికి ప్రధాన కారణం. ఇది అభ్యర్థులకు తెలిసినప్పటికీ వివిధ పోటీ పరీక్షలకు కరెంట్ అఫైర్స్ విభాగం ఎలా సిద్ధపడాలో తెలియక గందరగోళ పడుతుంటారు. అలాంటి సందేహాలు మరియు గందరగోళాన్ని నివృత్తి చేయడానికే www.jagranjosh.com.ఈ ఈ-బుక్ ఆలోచనతో మీ ముందుకు వచ్చింది. కరెంట్ అఫైర్స్ విభాగం చాలా విస్తృతమైనది, అయినప్పటికీ 2015 ఫిబ్రవరి నెలలో సాధ్యమయ్యే అన్ని కరెంట్ అఫైర్స్ ను సేకరించడం జరిగింది.వివిధ పోటీ పరీక్షల అవసరాలను దృష్టిలో పెట్టుకుని, వాటికి తగ్గట్టుగా కరెంట్ అఫైర్స్ ఫిబ్రవరి 2015, ఈ-బుక్ వివిధ విభాగాలుగా విభజించబడింది. అంతర్జాతీయం, జాతీయం, ఆర్థీకరంగం, పర్యావరణం మరియు జీవావరణ వ్యవస్థ, సైన్స్ & టెక్నాలజీ, కార్పొరేట్, క్రీడలు, రాష్ట్రాలు, మరియు న్యూస్ కాప్సూల్ వంటి విభాగాలుగా సమగ్ర వార్తలు, తేదిలవారిగా అమర్చబడి అందించబడ్డాయి.

అక్కడక్కడా కొన్ని విచలనాలు ఉన్నప్పటికీ, కేవలం అవి ప్రతి విభాగంలోనూ అత్యంత ముఖ్యమైన కరెంట్ అఫైర్స్ వార్తలకు ప్రాధాన్యత ఇవ్వాలనే ఉద్దేశంతో చేసినవే. చదివిన వార్త, సుదీర్ఘకాలం పాఠకుల మనస్సుల్లో ఉండే విధంగా ఒక ఖచ్చితమైన ప్రణాళికతో ఈ కరెంట్ అఫైర్స్ ఇవ్వబడినవి. అభ్యర్థులు, పరీక్ష సమయంలో ముఖ్యమైన సంఘటనలు గురించుకునేందుకు సహాయపడే విధంగా, అవసరమైన ప్రతి వార్తాంశం యొక్క నేపధ్యం మరియు విశ్లేషణ అందించబడింది.

Copyright ©Jagranjosh.com

All rights reserved. No part or the whole of this eBook may be copied, reproduced, stored in retrieval system or transmitted and/or cited anywhere in any form or by any means (electronic, mechanical, photocopying, recording or otherwise), without the written permission of the copyright owner. If any misconduct comes in knowledge or brought in notice, strict action will be taken.

Disclaimer

Readers are requested to verify/cross-check up to their satisfaction themselves about the advertisements, advertorials, and external contents. If any miss-happening, ill result, mass depletion or any similar incident occurs due to any information cited or referenced in this e-book, Editor, Director/s, employees of Jagranjosh.com can't be held liable/ responsible in any matter whatsoever. No responsibilities lie as well in case of the advertisements, advertorials, and external contents.

విషయ సూచిక పేజి

ముందుమాట 2

ఈ నెలలోని ముఖ్యవార్తలు 6

15వ ఢిల్లీ సుస్థిరాభివృద్ధి శిఖరాగ్ర సమావేశం 6

14వ ఆర్థిక సంఘ సిఫార్సులను అంగీకరించిన కేంద్ర ప్రభుత్వం 6

2015-16 భారత రైల్వే బడ్జెట్ ముఖ్యాంశాలు 6

2015అస్కార్ అవార్డులు ప్రధానం 7

ప్రముఖ సినీ నిర్మాత దగ్గుపాటి రామానాయుడు అస్తమయం 7

ఢిల్లీ ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన అరవింద్ కేజ్రీవాల్ 8

హీట్ ఆస్ పవర్ పేరుతో నివేదిక విడుదల చేసిన సెంటర్ ఫర్ సైన్స్ అండ్ ఎన్విరాన్మెంట్ 8

2015-16 భారత రైల్వే బడ్జెట్ ముఖ్యాంశాలు 9

భారత ఆర్థిక సర్వే 2014-15: ముఖ్యాంశాలు 10

2015 – 16 కేంద్ర బడ్జెట్: ముఖ్యాంశాలు 10

అంతర్జాతీయం | ప్రపంచం – INTERNATIONAL 12

నే ప్యి టాయ్ లో జరిగిన 5వ భారత్-మయన్మార్ ఉమ్మడి వాణిజ్య కమిటీ సమావేశం 12

యెమెన్ లో దౌత్యకార్యాలయం మూసివేసిన అమెరికా 12

లిబరల్ పార్టీ నాయకత్వం పై అవిశ్వాస తీర్మానంలో ఆస్ట్రేలియా ప్రధాని టోనీ అబోట్ గెలుపు 12

ఇటలీ అధ్యక్షునిగా సెర్గియో మట్టరేల్లా ప్రమాణస్వీకారం 13

సమాచార సేకరణ ఉపగ్రహంను విజయవంతంగా ప్రారంభించిన జపాన్ 13

జాతీయం|భారత్-NATIONAL|INDIA 14

2014 రాజ్యాంగ (షెడ్యూల్డ్ కులాల) ఉత్తర్వుల (సవరణ) బిల్లును ఆమోదించిన రాజ్యసభ 14

సాయిల్ హెల్త్ కార్డు పథకంను ప్రారంభించిన ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ 14

jagranjosh.com

ప్రధాన్ మంత్రి గ్రామ్ సడక్ యోజన యొక్క సవరించిన మార్గదర్శకాలకు కేంద్రం ఆమోదం 14
రాష్ట్రీయ ఖేల్ ప్రోత్సాహన్ పురస్కార్ పథకంను సవరించిన యువజన వ్యవహారాల & క్రీడలు మంత్రిత్వశాఖ....15
నీతి ఆయోగ్ లో మూడు ముఖ్యమంత్రుల ఉపసంఘాలను ఏర్పాటు చేసిన ప్రధాన మంత్రి....15
పాఠశాలలో మోరల్ సైన్స్ను తప్పనిసరి చేయడానికి కేంద్ర ప్రభుత్వ స్పందనను కోరిన సుప్రీం కోర్టు 15
స్వచ్ఛ భారత్ మిషన్ ఇతివృత్తంతో స్మారక తపాలా స్టాంపులు విడుదల చేసిన కేంద్ర ప్రభుత్వం 16

న్యూస్ క్యాప్సుల్-NEWS CAPSULE 16

ఆంధ్ర ప్రదేశ్లోని గుంటూరు నగరం యొక్క వృక్ష జాతులు పేరుతో పుస్తకం రచించిన పిఆర్ మోహన్ రావు 16
ఎఫ్ఎఐ వద్ద ప్రాంతాల మరియు కేంద్ర కార్యకలాపాల యొక్క నిర్వహణాధికారిగా రవి చౌదరి నియామకం....16
బంగ్లాదేశ్ లో యుద్ధ నేరాలకుగాను అబ్దుల్ జబ్బర్ కు జీవిత ఖైదు....17
మధ్యప్రదేశ్ గవర్నర్ రాంనరేష్ యాదవ్ రాజీనామా 17
IPCC చైర్ పర్సన్ పదవికి రాజేంద్ర కే పచౌరి రాజీనామా 17
ఫిబ్రవరి 21న అంతర్జాతీయ మాతృ భాషా దినోత్సవం నిర్వహణ....18
ఇస్రో యొక్క స్పేస్ అప్లికేషన్స్ కేంద్రం చీఫ్ గా తపన్ మిశ్రా నియామకం 18
2014 జ్ఞానపీఠ్ అవార్డుకు ఎంపికైన ప్రఖ్యాత మరాఠీ రచయిత భాలచంద్ర నేమడే 18

ఆర్థిక రంగం-ECONOMY....19

వాడుకలో లేని అకౌంట్ల జాడకోసం ఆన్లైన్ హెల్ప్ డెస్క్ ప్రారంభించిన ఇపిఎఫ్ఓ (EPFO)....19
ఒక రూపాయి నోట్లను తిరిగితీసుకురావడానికి ఆర్బిఐ నిర్ణయం....19
పట్టణ సహకార బ్యాంకులకై R గాంధీ నేతృత్వంలో ఉన్నత స్థాయి కమిటీని నియమించిన ఆర్బిఐ....19

క్రీడలు-SPORTS 20

ఐసిసి క్రికెట్ హాల్ ఆఫ్ ఫేమ్ లో స్థానం పొందిన అనిల్ కుంబ్లే మరియు బెట్టీ విల్సన్ 20
మెర్లబోన్ క్రికెట్ క్లబ్ యొక్క గౌరవ జీవితకాల సభ్యత్వాన్ని పొందిన సౌరవ్ గంగూలీ 20
2015 జాతీయ క్రీడల్లో మెడల్ గెలిచిన పిన్న వయస్కురాలు సలోని దలాల్....20

సైన్స్ మరియు టెక్నాలజీ-SCIENCE AND TECHNOLOGY....21

బ్లూ టంగ్ వ్యాధికి రక్షా బ్లూ టీకా ప్రారంభం....21
ఒడిశాలోని చాందీపూర్ నుండి అణ్వస్త్ర సామర్థ్యం కలిగిన పృథ్వీ-II క్షిపణి పరీక్ష 21
భూమి అంతర్భాగానికి సొంత అంతర్గత భాగం కలదు: అధ్యయనం 21
ఐఎన్ఎస్ కోలకతా నుండి విజయవంతంగా బ్రహ్మోస్ క్షిపణి పరీక్ష 22
క్యాన్సర్ మరియు అంటు వ్యాధులు కోసం కొత్త 3D టీకాను కనుగొన్న పరిశోధకులు 22

jagranjosh.com

కార్పొరేట్-CORPORATE 22

2015 ఐసీసీ క్రికెట్ ప్రపంచ కప్ కోసం భాగస్వాములైన రిలయన్స్ కమ్యూనికేషన్స్ మరియు ట్విట్టర్ 22

తెలుగు టెలివిజన్ ఛానల్ మా టెలివిజన్ నెట్వర్క్ లిమిటెడ్ ను కొనుగోలు చేసిన స్టార్ ఇండియా ప్రైవేట్ లిమ 23

పర్యావరణం మరియు జీవావరణ వ్యవస్థ-ECOLOGY & ENVIRONMENT 23

భారతదేశంలో వాయు నాణ్యత పరిశీలించే మొదటి మొబైల్ App సఫర్-ఎయిర్ ప్రారంభం 23

కేరళలో కనుగొన బడ్డ నాలుగు కొత్త జాతుల చేపలు 24

భారత్ పశ్చిమ తీరంలో కనుగొనబడ్డ ఉల్వ పశ్చిమ బాస్ట్ మరియు క్లాడోఫోర గోఎంసిస్ బాస్ట్ అనే ఆల్గే జాతులు 24

శేషాచలం జీవావరణ ప్రాంతంలో క్రయోప్సిలియ టాప్రోబానిక అనే ఎగిరే పాము గుర్తింపు 24

రాష్ట్రాలు -STATES 25

ఆంధ్ర ప్రదేశ్ కు 850 కోట్ల రూపాయల అభివృద్ధిప్యాకేజీని ప్రకటించిన కేంద్ర ప్రభుత్వం 25

2015 ఢిల్లీ శాసనసభ ఎన్నికల ఫలితాలు ప్రకటన 25

గోదావరి పుష్కరాలను కుంభమేళా తరహాలో నిర్వహించనున్న తెలంగాణ 25

ఈ-గవర్నెన్స్ పై గుజరాత్ లో జరిగిన 18వ జాతీయ సమావేశాలు 26

FEEDBACK 27

jagranjosh.com

ఈ నెలలోని ముఖ్యవార్తలు

15వ ఢిల్లీ సుస్థిరాభివృద్ధి శిఖరాగ్ర సమావేశం

15వ ఢిల్లీ సుస్థిర అభివృద్ధి శిఖరాగ్ర సమావేశాలు 2015 ఫిబ్రవరి 5 నుండి 7వరకు తాజ్ ప్యాలెస్ హోటల్, న్యూఢిల్లీలో జరిగాయి. ఈ శిఖరాగ్ర సమావేశాలను ఎనర్జీ అండ్ రిసోర్సెస్ ఇన్స్టిట్యూట్ (టి.ఇ.ఆర్.ఐ.) నిర్వహించింది. ఈ సమావేశం యొక్క ముఖ్య ఉదేశ్యం సుస్థిర అభివృద్ధి మరియు పర్యావరణ మార్పు. రాజకీయనేతలు, దౌత్యవేత్తలు, కార్పొరేట్లు, ప్రభుత్వ అధికారులు, మీడియా, ఎన్జీఓలు మరియు కార్యకర్తలు ఈ సమావేశానికి హాజరైయ్యారు.

ఇక్కడ క్లిక్ చేయండి

14వ ఆర్థిక సంఘ సిఫార్సులను అంగీకరించిన కేంద్ర ప్రభుత్వం

2015 ఫిబ్రవరి మూడవ వారంలో 14వ ఫైనాన్స్ కమిషన్ సిఫార్సులను కేంద్ర ప్రభుత్వం అంగీకరించింది. మాజీ రిజర్వ్ బ్యాంక్ గవర్నర్ డాక్టర్ వైవి రెడ్డి నేతృత్వంలోని కమిషన్ రాష్ట్రాల పురోగతి కోసం మరింత శక్తి అందించడానికి ప్రయత్నించింది.

కేంద్ర ప్రభుత్వంలో ఇప్పటివరకున్న ఒక సైజు అన్నింటికి సరిపోవాలి అనే నిబద్ధతను దూరపరుస్తూ పన్ను రాబడులలో ఎక్కువ వాటా రాష్ట్రాలకు ఆదాయంగా ఇవ్వాలని కమిషన్ సిఫార్సు చేసింది.

14వ ఫైనాన్స్ కమిషన్ సిఫార్సులకోసం ఇక్కడ క్లిక్ చేయండి.

2015-16 భారత రైల్వే బడ్జెట్ ముఖ్యాంశాలు

కేంద్ర రైల్వే శాఖ మంత్రి సురేశ్ ప్రభు తొలిసారి లోక్ సభలో 26 ఫిబ్రవరి 2015న 2015-16 రైల్వే బడ్జెట్ ను ప్రవేశపెట్టారు. పరిశుభ్రత, రైల్వే భద్రతకు పెద్దపీట వేస్తూ, రైల్వేల అభివృద్ధితోనే దేశాభివృద్ధి అని సురేశ్ ప్రభు తెలిపారు.

రైల్వే బడ్జెట్ ముఖ్యాంశాలు

• రైళ్ల రాకపోకలపై ఎస్ ఎంఎస్ సదుపాయం

• తక్కువ ధరకే తాగునీరు

• సాధారణ బోగీల్లో మొబైల్ ఛార్జింగ్ సదుపాయం

• రాజధాని ఎక్స్ ప్రెస్ ల వేగాన్ని పెంచేందుకు కృషి

• రైల్వే ప్రాజెక్టుల నిర్మాణంలో రాష్ట్రాల సహకారం తీసుకుంటాం

• రైళ్లలో నాణ్యమైన ఆహారం అందించేందుకు కృషి

• ఆరు నెలల్లో 17వేల బయో టాయిలెట్స్ నిర్మాణం

మరింత సమాచారం కోసం ఇక్కడ క్లిక్ చేయండి.

2015అస్కార్ అవార్డులు ప్రధానం

ప్రపంచంలోనే ప్రతిష్టాత్మకమైన ఆస్కార్ అవార్డుల ప్రదానోత్సవం అమెరికాలోని లాస్ ఏంజెల్స్- హాలీవుడ్ డాల్బీ థియేటర్-లో 23 ఫిబ్రవరి 2015 జరిగింది. ఆస్కార్ అవార్డులను అకాడమీ అవార్డులని కూడా వ్యవహరిస్తారు. ఈ 2015 ఆస్కార్ అవార్డులు 87వ అకాడమీ అవార్డులు.

2015 ఆస్కార్ అవార్డు విజేతల జాబితా కోసం ఇక్కడ క్లిక్ చేయండి.

ప్రముఖ సినీ నిర్మాత దగ్గుపాటి రామానాయుడు అస్తమయం

ప్రముఖ సినీ నిర్మాత దగ్గుబాటి రామానాయుడు 18 ఫిబ్రవరి 2015న హైదరాబాద్ లో కాన్సర్ వ్యాధి కారణంగా మరణించారు. ఆయన వయసు 79 ఏళ్ళు.

దగ్గుపాటి రామానాయుడు గురించి

• ఈయన 1936 జూన్ 6వ తేదీన ప్రకాశం జిల్లా కారంచేడులో జన్మించారు.

• ఒకే వ్యక్తి శతాధిక చిత్రాలను నిర్మించి, ప్రపంచ రికార్డ్ సృష్టించిన నిర్మాతగా డి. రామానాయుడు గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ లో చోటు సంపాదించారు.

మరింత సమాచారం కోసం ఇక్కడ క్లిక్ చేయండి

ఢిల్లీ ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన అరవింద్ కేజ్రీవాల్

14 ఫిబ్రవరి 2015న ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత అరవింద్ కేజ్రీవాల్, ఢిల్లీ ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేశారు. ఢిల్లీలోని రామ్ లీలా మైదానంలో లెఫ్ట్-నెంట్ గవర్నర్ నజీబ్ జుంగ్, అరవింద్ కేజ్రీవాల్ చేత ప్రమాణస్వీకారం చేయించారు. అరవింద్ కేజ్రీవాల్ తో పాటు మరో ఆరుగురు: మనీష్ సిసోడియా, సత్యేంద్ర జైన్, జితేంద్ర తోమార్, గోపాల్ రాయ్, సందీప్ కుమార్ మరియు అసిం అహ్మద్ ఖాన్ లు కేబినెట్ మంత్రులుగా ప్రమాణస్వీకారం చేశారు. 13 ఫిబ్రవరి 2015న భారత రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ, ఢిల్లీ యొక్క జాతీయ రాజధాని ప్రాంత ప్రభుత్వానికి ముఖ్యమంత్రిగా అరవింద్ కేజ్రీవాల్ ను నియమించారు.

మరింత సమాచారం కోసం ఇక్కడ క్లిక్ చేయండి.

హీట్ ఆస్ పవర్ పేరుతో నివేదిక విడుదల చేసిన సెంటర్ ఫర్ సైన్స్ అండ్ ఎన్విరాన్మెంట్

22 ఫిబ్రవరి 2015 న సెంటర్ ఫర్ సైన్స్ అండ్ ఎన్విరాన్మెంట్ (CSE), హీట్ ఆన్ పవర్ పేరుతో ఒక నివేదికను విడుదల చేసింది. ఈ నివేదిక, భారతదేశంలోని బొగ్గు ఆధారిత థర్మల్ విద్యుత్ ప్లాంట్లు, ప్రపంచంలోనే అత్యంత అసమర్థవంతమైనవిగా పేర్కొంది. ఈ నివేదికను, భారతదేశం యొక్క హరిత విప్లవ పితామహుడు MS స్వామినాథన్ విడుదల చేశారు. దీనిని CSE యొక్క గ్రీన్ రేటింగ్ ప్రాజెక్ట్ (GRP) కింద నిర్వహించిన రెండు సంవత్సరాల కాలం పరిశోధనాధ్యయనం తర్వాత విడుదల చేశారు.

పూర్తి వివరాలకు ఇక్కడ క్లిక్ చేయండి.

2015-16 భారత రైల్వే బడ్జెట్ ముఖ్యాంశాలు

కేంద్ర రైల్వే శాఖ మంత్రి సురేశ్ ప్రభు తొలిసారి లోక్ సభలో 26 ఫిబ్రవరి 2015న 2015-16 రైల్వే బడ్జెట్ ను ప్రవేశపెట్టారు. పరిశుభ్రత, రైల్వే భద్రతకు పెద్దపీట వేస్తూ, రైల్వేల అభివృద్ధితోనే దేశాభివృద్ధి అని సురేశ్ ప్రభు తెలిపారు.

రైల్వే బడ్జెట్ ముఖ్యాంశాలు

- రైళ్ల రాకపోకలపై ఎస్-ఎంఎస్ సదుపాయం
- తక్కువ ధరకే తాగునీరు
- సాధారణ బోగీల్లో మొబైల్ ఛార్జింగ్ సదుపాయం
- రాజధాని ఎక్స్-ప్రెస్-ల వేగాన్ని పెంచేందుకు కృషి
- రైల్వే ప్రాజెక్టుల నిర్మాణంలో రాష్ట్రాల సహకారం తీసుకుంటాం
- రైళ్లలో నాణ్యమైణ ఆహారం అందించేందుకు కృషి
- ఆరు నెలల్లో 17వేల బయో టాయిలెట్స్ నిర్మాణం
- ప్రయాణికులు అయిదు నిమిషాల్లో టిక్కెట్ పొందే ఏర్పాటు
- 650 స్టేషన్లలో కొత్తగా టాయిలెట్స్ నిర్మాణం
- ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు అందించటమే ప్రధాన లక్ష్యం
- రైల్వే టిక్కెట్ ధరలు పెంచటం లేదు
- కొత్త రైల్వే లైన్ల నిర్మాణంలో ప్రయివేట్ భాగస్వామ్యం
- వచ్చే అయిదేళ్లలో రైల్వేలో రూ.8.5 కోట్లు పెట్టుబడులు
- ప్యాసింజర్ రైళ్ల స్పీడ్ గంటకు 25 కిలోమీటర్లు పెంచలేమా?
- రైల్వేలపై ప్రజలు భారీ అంచనాలతో ఉన్నారు

మరింత సమాచారం కోసం ఇక్కడ క్లిక్ చేయండి.

jagranjosh.com

భారత ఆర్థిక సర్వే 2014-15: ముఖ్యాంశాలు

కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ 27 ఫిబ్రవరి 2015న భారత ఆర్థిక సర్వేను పార్లమెంట్లో ప్రవేశపెట్టారు. ఆర్థిక సర్వే, గడచిన12 నెలల్లో భారత ఆర్థిక పరిణామాలపై సమీక్షలను, ప్రధాన అభివృద్ధి కార్యక్రమాల నిర్వహణా సారాంశాన్ని మరియు ప్రభుత్వ విధాన కార్యక్రమాలు మరియు స్వల్ప మరియు మధ్యస్థ నిర్ణీత కాలంలోని ఆర్థికవ్యవస్థ యొక్క అవకాశాలను ప్రముఖంగా ప్రకటిస్తుంది. lమూడంచల వ్యూహాన్ని ఆర్థిక సర్వే 2014-15 లో సూచించారు

పూర్తి వివరాలకు ఇక్కడ క్లిక్ చేయండి.

2015 - 16 కేంద్ర బడ్జెట్: ముఖ్యాంశాలు

కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్-జైట్లీ లోక్-సభలో 28 ఫిబ్రవరి 2015న కేంద్ర బడ్జెట్-ను ప్రవేశపెట్టారు. 2015-16 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఆయన ప్రవేశపెట్టిన బడ్జెట్ లోని ముఖ్యాంశాలు ఇవీ...

మొత్తం బడ్జెట్ - కేటాయింపులు..

- కేంద్ర బడ్జెట్ రూ.17,77,477 కోట్లు
- ప్రణాళికా వ్యయం రూ.4,65,000
- ప్రణాళికేతర వ్యయం రూ.13,12,200 కోట్లు
- రక్షణకు రూ.2,46,727 కోట్లు
- వైద్యానికి రూ. 3,31,500 కోట్లు
- విద్యా రంగానికి రూ.68,960 కోట్లు
- గృహనిర్మాణాలకు రూ.22,407 కోట్లు
- మహిళా శిషు సంక్షేమం రూ.10,500 కోట్లు

- జల వనరులకు రూ.4,173 కోట్లు
- ఏపీలో ఐఐఎం ఏర్పాటు
- సోలార్ ఎలక్ట్రికల్ వాహనాలకు రూ.70 కోట్లు
- నిర్భయ ఫండ్-కు వెయ్యి కోట్లు
- ఎస్సీ సంక్షేమ పథకాలకు రూ.30 వేల కోట్లు
- మైక్రో ఫైనాన్స్ కు ముద్ర బ్యాంకు ద్వారా రూ.20 వేల కోట్లు.
- ఎంజీఎన్ రేగాకు రూ.5 వేల కోట్లు
- అల్ట్రా మెగా పవర్-కు లక్ష కోట్లు.
- ఉపాధి హామీ పథకానికి అదనంగా రూ.5 వేల కోట్లు
- గ్రామీణ ఉపాధి హామీ పథకానికి రూ.34 వేల కోట్లు
- వ్యవసాయ రుణాలు రూ.8.5 కోట్లు ఇవ్వాలనేది లక్ష్యం.
- మైక్రో ఫైనాన్స్ కు ముద్ర బ్యాంకు ద్వారా రూ.20 వేల కోట్లు.
- నాబార్డుకు 25 వేల కోట్లు
- ఐటీ హబ్ ఏర్పాటుకు 150 కోట్లు

మరింత సమాచారం కోసం ఇక్కడ క్లిక్ చేయండి.

jagranjosh.com

అంతర్జాతీయం | ప్రపంచం – International

నే ప్యి టాయ్ లో జరిగిన 5వ భారత్-మయన్మార్ ఉమ్మడి వాణిజ్య కమిటీ సమావేశం

17 ఫిబ్రవరి 2015న మయాన్మార్ లోని నే ప్యి టాయ్ లో 5వ భారత్-మయన్మార్ ఉమ్మడి వాణిజ్య కమిటీ సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశానికి భారత కేంద్ర పరిశ్రమల & వాణిజ్య శాఖ సహాయ మంత్రి (స్వతంత్ర హోదా), మయన్మార్ యొక్క కేంద్ర వాణిజ్యశాఖా మంత్రి యు విన్ మ్యింట్ తో కలిసి ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో, ఇరు దేశాల ప్రజా పరిచయాలు, ఔషధ రంగం, వ్యవస్థాపక అభివృద్ధి, నైపుణ్యం, శక్తి, వ్యవసాయం, అనుసంధానత, సరిహద్దు వాణిజ్యం ప్రోత్సహించడానికి మరి ముఖ్యంగా అవస్థాపన అభివృద్ధి మరియు పరస్పర పెట్టుబడులు ప్రోత్సహించటానికి, రెండు దేశాలు కట్టుబడ్డాయి.

సమావేశం యొక్క ముఖ్యాంశాలు కోసం ఇక్కడ క్లిక్ చేయండి.

యెమెన్ లో దౌత్యకార్యాలయం మూసివేసిన అమెరికా

యెమెన్ లో జరుగుతున్న రాజకీయ అస్థిరత్వం మరియు భద్రతా సమస్యల దృష్ట్యా, అక్కడున్న తన దౌత్యకార్యాలయాన్ని మూసివేసి తన సిబ్బందినంతటిని తరలిస్తున్నట్లు 10 ఫిబ్రవరి 2015న అమెరికా రాష్ట్ర విభాగం ధ్రువీకరించింది. హౌతి పోరాటయోధులు, రాజధాని సానాను ముట్టడించి, తద్వారా దేశ నియంత్రణను చేజిక్కించుకుకోవడం కొన్ని నెలలుగా యెమెన్ సంక్షోభంలో ఉంది. సంవత్సరాల సంక్షోభం తరువాత, యెమెన్ విభేదాలు మరింత పెరిగి ఒక పూర్తిస్థాయి పౌర యుద్ధంగా మారింది. వివాదాలు ప్రాంతీయ, రాజకీయ, గిరిజన మరియు మత ప్రత్యర్థులు ఒకరిమీద ఒకరు పెంచుకుంటున్నవే.

పూర్తి వివరాలకు ఇక్కడ క్లిక్ చేయండి.

లిబరల్ పార్టీ నాయకత్వం పై అవిశ్వాస తీర్మానంలో ఆస్ట్రేలియా ప్రధాని టోనీ అబోట్ గెలుపు

లిబరల్ పార్టీ యొక్క అగ్రనాయకత్వంలో చీలికల ద్వారా తలెత్తిన అవిశ్వాస తీర్మానం నుండి ఆస్ట్రేలియా ప్రధాని టోనీ అబోట్ 9 ఫిబ్రవరి 2015 న బయటపడ్డారు. టోనీ అబోట్, 2013, సెప్టెంబర్ లో ఆస్ట్రేలియా ప్రధానమంత్రిగా ఎన్నికయ్యారు. నాయకత్వ స్పిల్ మోషన్ (39 ఓట్లు)ను, పాలక లిబరల్ పార్టీ (61 ఓట్లు) ఓడించింది. పోటీదారులకు పార్టీ ఉన్నత స్థానాలను ఇవ్వకూడదని నిర్ణయించింది.

పూర్తి వివరాలకు ఇక్కడ క్లిక్ చేయండి.

ఇటలీ అధ్యక్షునిగా సెర్గియో మట్టరేల్లా ప్రమాణస్వీకారం

3 ఫిబ్రవరి 2015న ఇటలీ అధ్యక్షుడిగా సెర్గియో మట్టరేల్లా స్వీకారం చేశారు. రెండవ ప్రపంచ యుద్ధం తర్వాత ఇటలీ గణతంత్ర దేశమైన తరువాత అతను ఇటలీకి 12వ అధ్యక్షుడైయ్యారు. రాజ్యాంగ కోర్టు న్యాయమూర్తి అయిన 73 ఏళ్ల సెర్గియో మట్టరేల్లా 31 జనవరి 2015న ఇటలీ అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. అలసట సంకేతాలు పేర్కొంటూ జనవరి 2015లో అధ్యక్ష పదవినుండి వైదొలిగిన 89 ఏళ్ల జార్జియో నపోలిటనో స్థానంలో సెర్గియో మట్టరేల్లా ఎన్నికైయ్యారు.

పూర్తి వివరాలకు ఇక్కడ క్లిక్ చేయండి.

సమాచార సేకరణ ఉపగ్రహంను విజయవంతంగా ప్రారంభించిన జపాన్

1 ఫిబ్రవరి 2015 న జపాన్ సమాచార సేకరణ ఉపగ్రహం (గూఢచారి ఉపగ్రహం)ను విజయవంతంగా ప్రారంభించింది. ఈ ఉపగ్రహంను దక్షిణ జపాన్ కగోశీమా ప్రిఫెక్చర్ లోని తనేగషీమ స్పేస్ సెంటర్ నుండి ప్రారంభించారు. హెచ్-2A (H-IIA) వాహక రాకెట్ ఈ ఉపగ్రహాన్ని కక్ష్యలోకి తీసుకెళ్ళింది. రాత్రింబవళ్ళు మరియు ఎటువంటి వాతావరణంలోనైనా భూమిమీదనుండి 300 మైళ్ల దూరంలోనున్న కక్ష్య నుండి భూగోళ అధ్యయనానికి రూపకల్పించబడిన అధునాతన రాడార్ పేలోడ్ ను ఈ ఉపగ్రహం మోస్తుంది.

ఉపగ్రహం యొక్క వివరాలకు ఇక్కడ క్లిక్ చేయండి.

అంతర్జాతీయ విభాగంలోని మరిన్ని విషయాలను తెలుసుకునేందుకు ఇక్కడ క్లిక్ చేయండి.

jagranjosh.com

జాతీయం|భారత్-NATIONAL|INDIA

2014 రాజ్యాంగ (షెడ్యూల్డ్ కులాల) ఉత్తర్వుల (సవరణ) బిల్లును ఆమోదించిన రాజ్యసభ

2014 రాజ్యాంగ (షెడ్యూల్డ్ కులాల) ఉత్తర్వుల (సవరణ) బిల్లును ముజువాణి ఓటుతో 24 ఫిబ్రవరి 2015న రాజ్యసభ ఆమోదించింది. ఈ బిల్లు హర్యానా, కర్ణాటక, ఒడిషా మరియు ఒక కేంద్ర పాలిత ప్రాంతమైన దాద్రా మరియు నాగర్ హవేలీ లోని షెడ్యూల్డ్ కులాల జాబితా సవరించడానికి ప్రయత్నిస్తుంది.

బిల్లులోని నిబంధనల కోసం ఇక్కడ క్లిక్ చేయండి.

సాయిల్ హెల్త్ కార్డు పథకంను ప్రారంభించిన ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ

19 ఫిబ్రవరి 2015న ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, రాజస్థాన్, శ్రీగంగానగర్ జిల్లాలోని, సూరత్ ఘర్ పట్టణంలో సాయిల్ హెల్త్ కార్డు పథకంను ప్రారంభించారు. ఈ జాతీయ పథకం, దేశ రైతులకు శాస్త్రీయంగా పొలాల నేలను విశ్లేషించడానికి సహాయం చేస్తుంది. తగిన పోషకాలు లేదా ఎరువుల ఉపయోగించడం ద్వారా ఉత్పాదకతను మెరుగుపరచదానికి రైతులకు సహాయం చేసె లక్ష్యంతో ఈ పథకం రూపొందించబడింది. ఈ ప్రణాళిక ప్రకారం, 3 సంవత్సరాల కాలంలో దేశంలోని రైతులకు 14 కోట్ల సాయిల్ హెల్త్ కార్డులు జారీ చేయబడతాయి. ఈ ప్రాజెక్టు కింద 2014-15 ఆర్థిక సంవత్సరంలో సుమారు 3 కోట్ల మంది రైతులు కవర్ చేయబదనున్నారు.

సాయిల్ హెల్త్ కార్డ్ విశేషాల కోసం ఇక్కడ క్లిక్ చేయండి.

ప్రధాన్ మంత్రి గ్రామ్ సడక్ యోజన యొక్క సవరించిన మార్గదర్శకాలకు కేంద్రం ఆమోదం

12 ఫిబ్రవరి 2015 న ప్రధాన్ మంత్రి గ్రామ్ సడక్ యోజన (పిఎంజిఎస్వై) మార్గదర్శకాల సవరణను కేంద్ర ప్రభుత్వం ఆమోదించింది. సాన్సాద్ ఆదర్శ్ గ్రామ్ యోజన (ఎస్ఎజివై) కింద పార్లమెంట్ సభ్యులు(ఎంపి) చే గుర్తించబడిన గ్రామ పంచాయతీల్లో అర్హత కలిగిన నివాసాలకు చేరేలా రహదారులు ఎంపిక చేసి, వాటి కొత్త కలయిక అలాగే వాటి అభివృద్ధికి ప్రాధాన్యత కల్పించాలని మార్గదర్శకాలు సవరణ చేయబడ్డాయి. గ్రామీణాభివృద్ధి శాఖా మంత్రి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. క్యాబినెట్ నిర్ణయానికి అనుగుణంగా అన్ని కేంద్ర మంత్రిత్వశాఖలు మరియు కేంద్ర ప్రభుత్వ విభాగాల్లో వాటి సంబంధిత

jagranjosh.com

కేంద్ర రంగంలో మార్గదర్శకాలలో అవసరమైన చర్య తీసుకోవాలని కోరారు. సాన్సాద్ ఆదర్శ్ గ్రామ్ యోజన కింద ఎంపిక చేసిన గ్రామ పంచాయతీలకు ప్రాధాన్యత కల్పించే విధంగా కేంద్ర ప్రాయోజిత పథకాలు మరియు కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు.

మార్గదర్శకాల ముఖ్యాంశాల కోసం ఇక్కడ క్లిక్ చేయండి.

రాష్ట్రీయ ఖేల్ ప్రోత్సాహన్ పురస్కార్ పథకంను సవరించిన యువజన వ్యవహారాల & క్రీడలు మంత్రిత్వశాఖ

11 ఫిబ్రవరి 2015న యువజన వ్యవహారాల & క్రీడలు మంత్రిత్వశాఖ రాష్ట్రీయ ఖేల్ ప్రోత్సాహన్ పురస్కార్ పథకంను సవరించింది. ఈ సవరించిన పథకంలో, రాష్ట్రీయ ఖేల్ ప్రోత్సాహన్ పురస్కార్ నాలుగు విభాగాలలో ఇవ్వబడుతుంది.

పూర్తి వివరాలకు ఇక్కడ క్లిక్ చేయండి.

నీతి ఆయోగ్ లో మూడు ముఖ్యమంత్రుల ఉపసంఘాలను ఏర్పాటు చేసిన ప్రధాన మంత్రి

నీతి ఆయోగ్ లో మూడు ముఖ్యమంత్రులు ఉపసంఘాలను నియమించినట్టు ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ 8 ఫిబ్రవరి 2015న ప్రకటించారు. ఈ నిర్ణయం నీతి ఆయోగ్ పాలక మండలి యొక్క మొదటి సమావేశంలో తీసుకున్నారు.

మూడు ఉపసంఘాలకు కేటాయించిన పనులు గురించి తెలుసుకునేందుకు ఇక్కడ క్లిక్ చెయ్యండి.

పాఠశాలలో మోరల్ సైన్స్ను తప్పనిసరి చేయడానికి కేంద్ర ప్రభుత్వ స్పందనను కోరిన సుప్రీం కోర్టు

దేశవ్యాప్తంగా ఒకటి నుండి పన్నెండు తరగతుల పాఠ్యాంశాల్లో మోరల్ సైన్స్ సబ్జెక్టును తప్పనిసరి చేయడంకోసమై అందిన వ్యాజ్యంమేరకు 2 ఫెబ్రవరి 2015న భారత సుప్రీం కోర్టు, ఈ విషయంపై స్పందించాలని కేంద్ర మానవ వనరుల అభివృద్ధి (హెచ్ఆర్డి)మంత్రిత్వ శాఖ మరియు సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎజ్యుమినేషన్ (సీబీఎస్ఈ)లను కోరింది.

స్వచ్ఛ భారత్ మిషన్ ఇతివృత్తంతో స్మారక తపాలా స్టాంపులు విడుదల చేసిన కేంద్ర ప్రభుత్వం

30 జనవరి 2015న మహాత్మా గాంధీ వర్ధంతిని పురస్కరించుకుని న్యూఢిల్లీలోని విజ్ఞాన్ భవన్ లో స్వచ్ఛ భారత్ మిషన్ ఇతివృత్తంతో స్మారక తపాలా స్టాంపులు విడుదల చేశారు. కేంద్ర సమాచార సాంకేతిక మంత్రిత్వ శాఖ ద్వారా ఈ స్టాంపులు విడుదలయ్యాయి. తపాలా విభాగం, మూడు స్మారక తపాలా బిళ్ళల సెట్ను జారీ చేసింది.

మరిన్ని ప్రాముఖ్య జాతీయవార్తలకు ఇక్కడ క్లిక్ చేయండి.

న్యూస్ క్యాప్సూల్ -NEWS CAPSULE

ఆంధ్ర ప్రదేశ్లోని గుంటూరు నగరం యొక్క వృక్ష జాతులు పేరుతో పుస్తకం రచించిన పిఆర్ మోహన్ రావు

ఆంధ్ర ప్రదేశ్లోని గుంటూరు నగరం యొక్క వృక్ష జాతులు : పిఆర్ మోహన్ రావు

పిఆర్ మోహన్ రావు ఆంధ్ర ప్రదేశ్లోని గుంటూరు నగరం యొక్క వృక్ష జాతులు పేరుతో ఒక పుస్తకం రచించారు. గుంటూరు నగరంలో గల వృక్ష సంపదను గురించి రచయిత ఈ గ్రంధంలో సమగ్రంగా వివరించారు.ఇది గుంటూరులోని అనేక జాతుల మొక్కలు మరియు చెట్లును గురించి అందుబాటులో ఉన్న మరియు ప్రామాణికమైన గ్రంధం.

మోహన రావు గురించి పూర్తి వివరాలకు ఇక్కడ క్లిక్ చేయండి.

ఎఫ్ఎఎ వద్ద ప్రాంతాల మరియు కేంద్ర కార్యకలాపాల యొక్క నిర్వహణాధికారిగా రవి చౌదరి నియామకం

24 ఫిబ్రవరి 2015న ఫెడరల్ ఏవియేషన్ అడ్మినిస్ట్రేషన్ (ఎఫ్ఎఎ) వద్ద ప్రాంతాలు మరియు కేంద్ర కార్యకలాపాల యొక్క నిర్వహణాధికారిగా భారతీయ-అమెరికన్ రవి చౌదరి, నియమితులయ్యారు. ఈ కీలక పదవిలో, చౌదరి తొమ్మిది విభిన్న ప్రాంతాల్లో విమానయాన విధులను చేపడతారు.

రవి చౌదరి గురించి పూర్తి వివరాలకు ఇక్కడ క్లిక్ చేయండి.

బంగ్లాదేశ్ లో యుద్ధ నేరాలకుగాను అబ్దుల్ జబ్బర్ కు జీవిత ఖైదు

అంతర్జాతీయ క్రైమ్స్ ట్రిబ్యునల్-1 బంగ్లాదేశ్ లో మాజీ జాతీయ పార్టీ లామేకర్ అబ్దుల్ జబ్బర్ కు 24 ఫిబ్రవరి 2015న జీవిత ఖైదు విధించింది. అతని గైర్హాజరు కారణంగా 10 లక్షల రూపాయిలు జరిమానా కుడా విధించారు. విచారణ ప్రారంభింభమైనప్పటినుండి కుడా జబ్బర్ పరారీలో ఉన్నారు.

అతను 1971 లో లిబరేషన్ యుద్ధం సమయంలో చేసిన నేరాలకు శిక్ష విధించింది. జస్టిస్ ఎమ్ ఎనఎతుర్ రహీమ్ నేతృత్వంలోని బెంచ్, ఒకవేళ జబ్బార్ జరిమానా చేలించలేక పోతే రెండేళ్ళు అదనంగా శిక్ష అనుభవించాలని తీర్పునిచారు.

మరింత సమాచారం కోసం ఇక్కడ క్లిక్ చెయ్యండి.

మధ్యప్రదేశ్ గవర్నర్ రాంనరేష్ యాదవ్ రాజీనామా

మధ్యప్రదేశ్ గవర్నర్ రాం నరేష్ యాదవ్ తన పదవికి 25 ఫిబ్రవరి 2015న రాజీనామా చేశారు. ఉద్యోగ నియామకాలకు సంబంధించిన స్కాంలో ఆయన కుమారుడు నిందితుడిగా ఉండటం, ఆయనపై కూడా సిట్ బృందం ఎఫ్ఐఆర్ దాఖలు చేయడంతో ఆయన రాజీనామా చేశారు. దీంతో ఇటీవలి కాలంలో ఆరోపణల కారణంగా బలవంతంగా పదవి నుంచి తప్పుకోవాల్సి వచ్చిన గవర్నర్ల జాబితాలోకి ఆయన కూడా చేరారు. ఇంతకుముందు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి గవర్నర్-గా వ్యవహరించిన ఎన్డీ తివారీ కూడా ఆరోపణల కారణంగానే తన పదవి పోగొట్టుకున్నారు.

మరింత సమాచారం కోసం ఇక్కడ క్లిక్ చెయ్యండి.

IPCC చైర్ పర్సన్ పదవికి రాజేంద్ర కే పచౌరి రాజీనామా

ఇంటర్-గవర్నమెంటల్ పనెల్ ఆన్ క్లిమేట్ చేంజ్ (IPCC) చైర్పర్సన్ పదవికి 24 ఫిబ్రవరి 2015న డాక్టర్ రాజేంద్ర కే పచౌరి రాజీనామా చేశారు. ఐక్యరాజ్య సమితి సెక్రటరీ జనరల్ బాన్ కి మూన్ కి రాసిన ఉత్తరంలో సంస్థకు సిరిన నాయకత్వం వహించాలేకున్నట్టు పచౌరి తెలియజేశారు. కొత్త చైర్పర్సన్ కోసం ఎన్నికల నిర్వహించే వరకు ఈ సంస్థకు ఇస్మాయిల్ ఎల్ గిజౌలి నేతృత్వం వహిస్తారు. పచౌరి ఏప్రిల్ 2002 నుంచి IPCC అధ్యక్షులుగా ఉన్నారు, అతని రెండవ పర్యాయం అక్టోబర్ 2015 లో ముగియనుంది.

మరింత సమాచారం కోసం ఇక్కడ క్లిక్ చేయండి.

ఫిబ్రవరి 21న అంతర్జాతీయ మాతృ భాషా దినోత్సవం నిర్వహణ

21 ఫిబ్రవరి 2015న ప్రపంచ వ్యాప్తంగా అంతర్జాతీయ మాతృ భాషా దినోత్సవం నిర్వహించారు. 2015 సంవత్సరానికి 'ఇంక్లుసివ్ ఎడ్యుకేషన్ త్రు అండ్ విత్ లాంగ్వేజ్- లాంగ్వేజ్ మేటర్స్' అనే థీమ్ తో నిర్వహించారు.

పూర్తి వివరాలకు ఇక్కడ క్లిక్ చేయండి.

ఇస్రో యొక్క స్పేస్ అప్లికేషన్స్ కేంద్రం చీఫ్ గా తపస్ మిశ్రా నియామకం

20 ఫిబ్రవరి 2015న గుజరాత్ లోని అహ్మాదాబాద్ వద్ద గల ఇస్రో యొక్క స్పేస్ అప్లికేషన్స్ కేంద్రం (ఎస్ఏసి) చీఫ్ గా ప్రముఖ శాస్త్రవేత్త తపస్ మిశ్రా నియమితులయ్యారు. ఎఎస్ కిరణ్ కుమార్ స్థానంలో తపస్ మిశ్రా నియమించబడ్డారు. కిరణ్ కుమార్ 12 జనవరి 2015 న భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) చైర్మన్ గా నియమితులయ్యారు.

మరింత సమాచారానికి ఇక్కడ క్లిక్ చేయండి.

2014 జ్ఞానపీఠ్ అవార్డుకు ఎంపికైన ప్రఖ్యాత మరాఠీ రచయిత భాలచంద్ర నేమడే

6 ఫిబ్రవరి 2015న ప్రఖ్యాత మరాఠీ రచయిత బాలచంద్ర నేమాడేను 2014 జ్ఞానపీఠ్ అవార్డుకు జ్ఞానపీఠ్ సెలక్షన్ బోర్డు ఎంపికచేసింది. భారతదేశం యొక్క అత్యున్నత సాహిత్య గౌరవ పురస్కారమైన ఈ జ్ఞానపీఠ్ అవార్డును అందుకున్న వారిలో ఈయన 50వ గ్రహీత. ఈయన ఈ జ్ఞానపీఠ్ అవార్డును ఏప్రిల్ 2015లో అందుకుంటారు. పది మంది సభ్యులతో కూడిన ఎంపిక సంఘం సమావేశంలో నిర్ణయం తీసుకుని నేమాడేను ఈ అవార్డుకు ఎంపిక చేశారు. ఈ సమావేశానికి పండితుడు, రచయిత మరియు విమర్శకుడు అయిన ప్రొఫెసర్ నామ్వర్ సింగ్ అధ్యక్షత వహించారు.

పూర్తి సమాచారం కోసం ఇక్కడ క్లిక్ చేయండి.

ఫిబ్రవరి నెలలోని న్యూస్ కాప్సూల్ లోని మరిన్ని వార్తలకు ఇక్కడ క్లిక్ చేయండి.

jagranjosh.com

ఆర్థిక రంగం-ECONOMY

వాడుకలో లేని అకౌంట్ల జాడకోసం ఆన్లైన్ హెల్ప్ డెస్క్ ప్రారంభించిన ఇపిఎఫ్ఓ (EPFO)

వాడుకలో లేని అకౌంట్ల వినియోగదారులను విశ్లేషించించి వాటి చివరి సెటిల్మెంట్ కోరడానికి ఒక ఆన్లైన్ సహాయం డెస్క్ ను ఎంప్లాయీస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ (ఇపిఎఫ్ఒ) 18 ఫిబ్రవరి 2015న ఏర్పాటు చేసింది. మొత్తం మీద 27000 కోట్ల రూపాయల సమతుల్యతతో 8.15 కోట్ల పనిచేయని ప్రావిడెంట్ ఫండ్ ఖాతాలు ఉన్నాయి.

మరిన్ని వివరాలకు ఇక్కడ క్లిక్ చేయండి.

ఒక రూపాయి నోట్లను తిరిగితీసుకురావడానికి ఆర్బిఐ నిర్ణయం

13 ఫిబ్రవరి 2015న రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఒక రూపాయి విలువ కలిగిన కరెన్సీ నోట్లు వెంటనే చెలామణీ తేనున్నట్టు ప్రకటించింది. ఈ నోట్లను భారతదేశం యొక్క ప్రభుత్వం ముద్రించనుంది. 2011 నాణేల చట్టం ప్రకారం ఈ కరెన్సీ నోట్లు చట్టబద్ధమైనవిగా ఆర్బిఐ తన ప్రకటనలో తెలియజేసింది. ఇప్పటికే చలామణిలో ఉన్న ఒక్క రూపాయినోట్లు కుడా చట్టబద్ధమైనవిగా ప్రకటించింది.

ఒక్కరూపాయి నోటు కొలతలు మరియు కూర్పు యొక్క వివరాలకు ఇక్కడ క్లిక్ చేయండి.

పట్టణ సహకార బ్యాంకులకై R గాంధీ నేతృత్వంలో ఉన్నత స్థాయి కమిటీని నియమించిన ఆర్బిఐ

30 జనవరి 2015న పట్టణ సహకార బ్యాంకింగ్ సెక్టార్ లో వ్యాపారాలు, పరిమాణం, మార్పిడి మరియు లైసెన్స్ షరతులను పునర్పరిశీలించడానికి మరియు తగిన సిఫార్సులు చేయడానికి ఒక ఉన్నత స్థాయి కమిటీని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బిఐ) నియమించింది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బిఐ) డిప్యూటీ గవర్నర్ R గాంధీ నేతృత్వంలో ఎనిమిది మంది సభ్యుల కమిటీ ఉంటుంది. **ఉన్నత స్థాయి కమిటీ కూర్పు కోసం క్లిక్ చేయండి.**

ఫిబ్రవరి నెలలో జరిగిన మరిన్ని ఆర్థిక విశేషాలను తెలుసుకునేందుకు ఇక్కడ క్లిక్ చేయండి

jagranjosh.com

క్రీడలు-SPORTS

ఐసిసి క్రికెట్ హాల్ ఆఫ్ ఫేమ్ లో స్థానం పొందిన అనిల్ కుంబ్లే మరియు బెట్టీ విల్సన్

ఆస్ట్రేలియాలోని మెల్బోర్న్ క్రికెట్ గ్రౌండ్ లోని అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ హాల్ ఆఫ్ ఫేమ్ లో భారత్ మాజీ కెప్టెన్ అనిల్ కుంబ్లే మరియు ఆస్ట్రేలియన్ మహిళా క్రికెటర్ బెట్టీ విల్సన్ లు 22 ఫిబ్రవరి 2015న స్థానం పొందారు. కుంబ్లే, విల్సన్ లు హాల్ ఆఫ్ ఫేం లోకి 77 మరియు 78వ వారిగా ప్రవేశించారు.

అనిల్ కుంబ్లే మరియు బెట్టీ విల్సన్ గురించి తెలుసుకునేందుకు ఇక్కడ క్లిక్ చేయండి.

మెర్లబోస్ క్రికెట్ క్లబ్ యొక్క గౌరవ జీవితకాల సభ్యత్వాన్ని పొందిన సౌరవ్ గంగూలీ

13 ఫిబ్రవరి 2015 న మెర్లబోన్ క్రికెట్ సంఘం (MCC) భారత మాజీ క్రికెట్ కెప్టెన్ సౌరవ్ గంగూలీకు జీవితకాల గౌరవ సభ్యత్వం ప్రదానం చేసింది. అతను జూలై 2014 నుండి MCC ప్రపంచ క్రికెట్ కమిటీ సభ్యుడిగా ఉన్నారు. ఆప్యాయంగా దాదా గాను మరియు కలకత్తా ప్రిన్స్ గాను పిలువ బడే గంగూలీ, భారత తరుపున 16 దీర్ఘ సంవత్సరాలు క్రికెట్ ఆడిన తరువాత 2012 లో అన్ని రకాల అంతర్జాతీయ క్రికెట్ నుండి రిటైర్ అయ్యారు. పూర్తి వివరాలకు ఇక్కడ క్లిక్ చేయండి.

2015 జాతీయ క్రీడల్లో మెడల్ గెలిచిన పిన్నవయస్కురాలు సలోని దలాల్

3 ఫిబ్రవరి 2015 న కేరళ లో జరుతున్న 35వ జాతీయ క్రీడల్లో కర్నాటకలోని పాఠశాల అమ్మాయి, సలోని దలాల్ అత్యంత చిన్న వయసులో మెడల్ సాదించింది. 12 ఏళ్ల సలోని 200 మీటర్ల బ్రెస్ట్ స్ట్రోక్ ఈత ఈవెంట్లో కాంస్య పతకం గెలుచుకుంది. 200 మీటర్ల బ్రెస్ట్ స్ట్రోక్ ఈత పోటీలలో గుజరాత్ కు చెందిన కళ్యాణి సక్సేనా మరియు మహారాష్ట్రకు చెందిన రితుజా ఉదేశ్ లో వరుసగా బంగారు మరియు వెండి పతకాలు గెలుచుకున్నారు.

పూర్తి వివరాలకు ఇక్కడ క్లిక్ చేయండి.

మరిన్ని క్రీడావార్తలు తెలుసుకునేందుకు ఇక్కడ క్లిక్ చేయండి.

jagranjosh.com

సైన్స్ మరియు టెక్నాలజీ –SCIENCE AND TECHNOLOGY

బ్లూ టంగ్ వ్యాధికి రక్షా బ్లూ టీకా ప్రారంభం

ప్రమాదకరమైన బ్లూ టంగ్ వ్యాధిని ఎదుర్కోవడానికి, రక్షా బ్లూ టీకాను 8 జనవరి 2015న తెలంగాణలోని హైదరాబాద్ లో భారత ఇమ్యునోజికాల్స్ లిమిటెడ్ (ఐఐఎల్) యొక్క సౌజన్యంలో గచ్చిబౌలిలో ప్రారంభించారు. జంతు పెంపకం సముదాయానికి ఈ బ్లూ టంగ్ వ్యాధి కారణంగా సంభవించే ఆర్థిక నష్టాన్ని తగ్గించాలనే లక్ష్యంతో ఈ టీకాను ప్రారంభించారు.

బ్లూ టంగ్ వ్యాధి గురించి తెలుసుకునేందుకు ఇక్కడ క్లిక్ చేయండి.

ఒడిశాలోని చాందీపూర్ నుండి అణ్వస్త్ర సామర్థ్యం కలిగిన పృథ్వీ-II క్షిపణి పరీక్ష

19 ఫిబ్రవరి 2015న, అణు ఆయుధాల సామర్థ్యం గల ఉపరితలం నుంచి ఉపరితల క్షిపణి పృథ్వీ-IIని ఒడిషాలోని బాలాసోర్ జిల్లాలో చాందీపూర్ సముద్రం మీదుగా వాడుక ప్రయత్నంలో భాగంగా భారత్, తన సైన్యం ద్వారా విజయవంతంగా పరీక్షించింది. ఈ క్షిపణిని దాని పూర్తి స్థాయి పరిధి 350 కిలోమీటర్లకు గానుు250 కిలోమీటర్లకి తగ్గించి ప్రయోగించారు. స్వదేశీ పరిజ్ఞానంతో అభివృద్ధి చేసిన ఈ క్షిపణిని ఇంటిగ్రేటెడ్ టెస్ట్ రేంజ్ (ఐటిఆర్)లోని రోడ్డు మొబైల్ లాంచ్ కాంప్లెక్స్-3 నుండి వ్యూహాత్మక దళాల అధికారి(ఎస్ఎఫ్సి) సిబ్బంది ప్రారంభించారు.

భూమి అంతర్భాగానికి సొంత అంతర్గత భాగం కలదు: అధ్యయనం

ఫిబ్రవరి 9, 2015న భూమి అంతర్భాగం మరియు దాని లోపలి భాగం గురించిన పరిశోధనలు ప్రచురించబడినవి. ఈ కొత్త అధ్యయనాలు భూమి అంతర్భాగం మరియు దాని లోపలి భాగం గురించి ఆశ్చర్యకరమైన సమాచారాన్ని బహిర్గతం చేశాయి. భూకంపం, స్వీయ సమన్వయము ద్వారా భూమి అంతర్భాగం యొక్క లోపలి భాగంలోని భూమధ్యరేఖా లక్షణాలు అనే అధ్యయనం పేరుతో ఈ పరిశోధనలు 9 ఫిబ్రవరి 2015 న నేచర్ జియో సైన్స్ లో ప్రచురించబడ్డాయి.

అధ్యయన విధానం కోసం ఇక్కడ క్లిక్ చేయండి.

jagranjosh.com

ఐఎస్ఎస్ కోలకతా నుండి విజయవంతంగా బ్రహ్మోస్ క్షిపణి పరీక్ష

14 ఫిబ్రవరి 2015 న, భారత నౌకాదాళము యొక్క తాజా విధ్వంసకారిణి ఐఎన్ఎస్ కోలకతా నుండి బ్రహ్మోస్ సూపర్సోనిక్ క్రూయిజ్ క్షిపణిని విజయవంతంగా పరీక్షించారు. క్షిపణి యొక్క అన్నిరూపకల్పనా పరిమితులు కలిగి ఉండడంతో గోవా తీరంనుండి ప్రయోగించారు. బ్రహ్మోస్ క్షిపణి యొక్క పరిధి 290 కిలోమీటర్లు మరియు 300 కిలోగ్రాముల సంప్రదాయ వార్ హెడ్ ను తీసుకునిపోతుంది. ఇది మాక్ 2.8, వేగాన్ని కలిగి ఉంది. ఇది అమెరికా క్షిపణి తోమహాక్ క్రూయిజ్ క్షిపణి కంటే మూడు రెట్లు వేగవంతమైనది. ప్రపంచంలో అత్యంత వేగవంతమైన క్రూయిజ్ క్షిపణులులో బ్రహ్మోస్ క్షిపణి ఒకటి. జలాంతర్గాములు, నౌకలు, విమానాలు మరియు భూమి నుండి కూడా దీనిని ప్రయోగించవచ్చు.

ఐఎస్ఎస్ కోలకతా గురించి తెలుసుకునేందుకు ఇక్కడ క్లిక్ చేయండి.

క్యాన్సర్ మరియు అంటు వ్యాధులు కోసం కొత్త 3D టీకాను కనుగొన్న పరిశోధకులు

క్యాన్సర్ మరియు అంటు వ్యాధులు కోసం పరిశోధకులు కొత్త 3D టీకాను కనుగొన్నారు. ఈ టీకా, ఒక 3D నిర్మాణం లోకి సమీకరించబడి, క్యాన్సర్ మరియు అంటు వ్యాధులపై దాడి చేసేలా రోగనిరోధక కణాలను ప్రేరేపిస్తుంది. ఈ పరిశోధన పత్రాలను డిసెంబర్ 2014 లో హార్వర్డ్ విశ్వవిద్యాలయానికి చెందిన సీనియర్ రచయిత డేవిడ్ మూనీ ద్వారా నేచర్ బయోటెక్నాలజీ లో ప్రచురించబడింది.

విధానాల కొరకు ఇక్కడ క్లిక్ చేయండి.

సైన్స్ మరియు టెక్నాలజీలో జరుగుతున్న రోజువారి అభివృద్ధిని సమగ్రంగా తెలుసుకునేందుకు ఇక్కడ క్లిక్ చేయండి.

కార్పొరేట్ -CORPORATE

2015 ఐసీసీ క్రికెట్ ప్రపంచ కప్ కోసం భాగస్వాములైన రిలయన్స్ కమ్యూనికేషన్స్ మరియు ట్విట్టర్

ఆరు వారాల 2015 ఐసిసి వరల్డ్ కప్ సమయంలో సూక్ష్మ బ్లాగింగ్ సైట్ ట్విట్టర్ వినియోదారులు ఉచితంగా ప్రాప్యత పొంది అనుసంధానించబడి ఉండడానికి 17 ఫిబ్రవరి 2015న అనిల్ అంబానికి చెందిన రిలయన్స్

కమ్యూనికేషన్స్ ఒప్పందం కుదుర్చుకుంది. ఈ ఒప్పందం ప్రకారం, రిలయన్స్ కమ్యూనికేషన్స్ వినియోదారులు ఎటువంటి డేటా ఛార్జ్ లేకుండా క్రీడాకారులు, వ్యాఖ్యాతలు, మరియు ప్రముఖుల ప్రత్యేక చిత్రాలు మరియు వీడియోలను చూడటానికి వీలు కల్పించనున్నారు.

పూర్తి సమాచారం కోసం ఇక్కడ క్లిక్ చేయండి.

తెలుగు టెలివిజన్ ఛానల్ మా టెలివిజన్ నెట్వర్క్ లిమిటెడ్ ను కొనుగోలు చేసిన స్టార్ ఇండియా ప్రైవేట్ లిమ

11 ఫిబ్రవరి 2015 న, తెలుగు టెలివిజన్ ఛానల్ అయిన మా టెలివిజన్ నెట్వర్క్ లిమిటెడ్ (ఎంటిఎన్ఎల్) ను, దాని బ్రాండ్, ఆస్తులు మరియు నాలుగు ప్రైవేట్ ఛానెల్లను అప్రకటిత పైకముతో స్టార్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కొనుగోలు చేసింది. ఈ కొనుగోలుతో, ఆదాయం పరంగా రెండవ అతిపెద్ద ప్రాంతీయ మార్కెట్ కలిగిన తెలుగు టి.వి.ను స్టార్ ఇండియా, కలిగి ఉంటుంది. మా టీవీ వ్యాపార విధానాలు మరియు పద్ధతులు స్టార్ ఇండియా యొక్క విధానాలకు ఒకసారి సమలేఖనమైతే ఈ కొనుగోలు వ్యవహారాలు అమలులోకి వస్తాయి. ఏదేమైనప్పటికీ, మా టెలివిజన్ నెట్వర్క్ యొక్క నిర్వహణను, దాని యజమానులు నిమ్మగడ్డ ప్రసాద్, తెలుగు సినీ ప్రముఖులు చిరంజీవి, అక్కినేని నాగార్జున, అల్లు అరవింద్ లు కొనసాగించనున్నారు.

మా టెలివిజన్ నెట్వర్క్ లిమిటెడ్ గురించి తెలుసు కోవడానికి ఇక్కడ క్లిక్ చేయండి.

కార్పొరేట్ విభాగంలోని ప్రాముఖ్య విషయాలను తెలుసుకునేందుకు ఇక్కడ క్లిక్ చెయ్యండి.

పర్యావరణం మరియు జీవావరణ వ్యవస్థ–ECOLOGY & ENVIRONMENT

భారతదేశంలో వాయు నాణ్యత పరిశీలించే మొదటి మొబైల్ App సఫర్-ఎయిర్ ప్రారంభం

మహారాష్ట్ర లోని పూణేలో వున్న ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ట్రాపికల్ మీటియోరోలజి వద్ద 17 ఫిబ్రవరి 2015న భారతదేశపు మొట్టమొదటి వాయు నాణ్యత పరిశీలించే మొబైల్ App **సఫర్-ఎయిర్** ప్రారభించబడింది. 2010లో కామన్వెల్త్ క్రీడల సందర్భంగా ఢిల్లీలో ప్రారంభించబడిన సిస్టమ్ ఆఫ్ ఎయిర్ క్వాలిటీ వెదర్ ఫోర్కాస్టింగ్ అండ్ రీసెర్చ్ యొక్క క్లుప్త వర్ణనే సఫర్. సఫర్ ప్రాజెక్ట్ డైరెక్టర్ గా గుఫ్రాన్ బెగ్ వ్యవహరిస్తున్నారు.

సంగ్రసమాచారం కోసం ఇక్కడ క్లిక్ చేయండి.

కేరళలో కనుగొన బడ్డ నాలుగు కొత్త జాతుల చేపలు

కేరళలో పుంటియుస్ నేల్సోని, పుంటియుస్ నీగ్రోనోటుస్, సిస్టోమస్ క్రిసెయస్ మరియు సిస్టోమస్ రుపుస్ అనే నాలుగు కొత్త చేప జాతులను కనుగొన్నారు. జనవరి 2015 చివరివారంలో ఇంటర్నేషనల్ జర్నల్ ఆఫ్ ఫౌనా అండ్ బయోలాజికల్ స్టడీస్ అనే జర్నల్ లో కనుగోలును ప్రచురించారు. కొల్లాంలోని బేబీ జాన్ మెమోరియల్ గవర్నమెంట్ కాలేజ్ లో జంతుశాస్త్ర ప్రొఫెసర్ మాథ్యూస్ ప్లమూట్టిల్, ఈ చేపలను కనుగొన్నారు.

నాలుగు కొత్త చేప జాతుల చేపలు గురించి తెలుసుకునేందుకు ఇక్కడ క్లిక్ చేయండి.

భారత్ పశ్చిమ తీరంలో కనుగొనబడ్డ ఉల్వ పశ్చిమ బాస్ట్ మరియు క్లాడోఫోర గోఎంసిస్ బాస్ట్ అనే ఆల్గే జాతులు

భారత్ పశ్చిమ తీరంలో ఉల్వ పశ్చిమ బాస్ట్ మరియు క్లాడోఫోర గోఎంసిస్ బాస్ట్ అనే ఆల్గే జాతులు కనుగొనబడ్డాయి. భూతాపం తగ్గించేందుకు వాతావరణంలోని కార్బన్ డయాక్సైడ్ పీల్చుకునే సామర్థ్యం కలిగిన ఈ రెండు జాతులు అద్భుతమైన కార్బన్ సంగ్రహ లక్షణాలు కలిగి ఉన్నాయి. ఈ జాతులను డాక్టర్ ఫెలిక్స్ బాస్ట్ నేతృత్వంలో పంజాబ్ సెంట్రల్ యూనివర్సిటీ, భటిండాలో పరిశోధన విద్యార్థులైన సతేజ్ భూషణ్ మరియు అయిజాజ్ అహ్మద్ జాన్ లు కనుగొన్నారు. ఈ పరిశోధన వివరాలను PLOs వన్ మరియు ఇండియన్ జర్నల్ ఆఫ్ మెరైన్ సైన్సెస్ లో ప్రచురించారు.

మరింత సమాచారం కోసం ఇక్కడ క్లిక్ చేయండి.

శేషాచలం జీవావరణ ప్రాంతంలో క్రయ్సోపిలియ టాప్రోబానిక అనే ఎగిరే పాము గుర్తింపు

శ్రీలంకకు చెందిన క్రయ్సోపిలియ టాప్రోబానిక అనే ఎగిరే పామును ఆంధ్రప్రదేశ్ లోని శేషాచలం జీవావరణ ప్రాంతంలో గుర్తించారు. ఈ పాము తొలిసారిగా శ్రీలంక దేశం వెలుపల కనబడింది. **గతంలో ఈ ఎగిరే పామును, శ్రీలంకలోని తేమ లేనటువంటి, మధ్యస్థ మండలాలకు చెందిన జాతిగా మాత్రమే గుర్తించారు.**

పర్యావరణం మరియు జీవావరణ వ్యవస్థ గురించిన మరింత సమాచారం కోసం ఇక్కడ క్లిక్ చేయండి

రాష్ట్రాలు -STATES

ఆంధ్ర ప్రదేశ్ కు 850 కోట్ల రూపాయల అభివృద్ధిప్యాకేజీని ప్రకటించిన కేంద్ర ప్రభుత్వం

4 ఫిబ్రవరి 2015న, ఆంధ్ర ప్రదేశ్ కు అభివృద్ధి ప్యాకేజీ మరియు తదర్థ మద్దతు కోసం 850 కోట్ల రూపాయలిచెందుకు కేంద్ర ప్రభుత్వము ఆమోదించింది. రాష్ట్రం యొక్క వెనుకబడిన ప్రాంతాలు రాయలసీమ మరియు ఉత్తర కోస్తా ప్రాంత అభివృద్ధి కోసం ఈ అభివృద్ధి ప్యాకేజీని అందించింది. 2014 ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టంలోని 46 (2) మరియు 46 (3) సెక్షన్లకు కట్టుబడి కేంద్ర ప్రభుత్వం ఈ అభివృద్ధి ప్యాకేజీ అందించింది.

పూర్తి వివరాలకు ఇక్కడ క్లిక్ చేయండి.

2015 ఢిల్లీ శాసనసభ ఎన్నికల ఫలితాలు ప్రకటన

10 ఫిబ్రవరి 2015న భారత ఎన్నికల సంఘం, 2015 ఢిల్లీ శాసనసభ ఎన్నికల ఫలితాలను ప్రకటించింది. అరవింద్ కేజ్రీవాల్ నేతృత్వంలోని ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) 70 సీట్లుకు 67 సీట్లు గెలిచి అసెంబ్లీలో సంపూర్ణ మెజారిటీ సాధించింది.

2015 ఢిల్లీ శాసనసభ ఎన్నికల ఫలితాల గురించి తెలుసుకునేందుకు ఇక్కడ క్లిక్ చేయండి.

గోదావరి పుష్కరాలను కుంభమేళా తరహాలో నిర్వహించనున్న తెలంగాణ

జూలై 2015లో జరగనున్న గోదావరి పుష్కరాలను కుంభమేళా తరహాలో భారిఎత్తున నిర్వహించనున్నట్టు తెలంగాణ ప్రభుత్వం 2 ఫెబ్రవరి 2015న ప్రకటించింది. ఈ నిర్ణయం హైదరాబాద్ లో జరిగిన తెలంగాణ ప్రభుత్వ క్యాబినెట్ సబ్-కమిటి సమావేశంలో తీసుకోబడింది.

గోదావరి పుష్కరాలకై తెలంగాణ ప్రభుత్వ క్యాబినెట్ సబ్-కమిటి తీసుకున్న ముఖ్యనిర్ణయాల కోసం క్లిక్ చేయండి.

ఈ-గవర్నెన్స్ పై గుజరాత్ లో జరిగిన 18వ జాతీయ సమావేశాలు


30 జనవరి 2015 నుండి 31 జనవరి 2015 వరకు గుజరాత్ లోని గాంధీనగర్ లో ఈ-గవర్నెన్స్ పై 18వ జాతియ సమావేశాలు జరిగాయి. **డిజిటల్ గవర్నెన్స్ - న్యూ ఫ్రాంటియర్స్** అనే ప్రధాన ఇతివృతంతో ఈ సమావేశాలు జరిగాయి. నైపుణ్యాభివృద్ధి & ఉపాధి రంగాలపై దృష్టి సారించారు.

మరింత సమాచారం కోసం ఇక్కడ క్లిక్ చేయండి.

రాష్ట్రాలలోని వివిధ ప్రాముఖ్య విశేషాలను తెలుసుకునేందుకు ఇక్కడ క్లిక్ చేయండి.

jagranjosh.com

FEEDBACK


Provide us with your feedback of the Ebook by mailing at
feedback@jagranjosh.com
This will help us serve you in a better way.